# కల్లోలిత ప్రాంతం.. శాంతి స్థాపనే పంతం

## బుల్డోజర్ జస్టిస్‌పై సుప్రీంకోర్టు తీర్పు

- తరచుగా నేరాలకు పాల్పడిన వారికి చెందిన ఆస్తులను చట్టపరమైన విధానాలను అనుసరించకుండా కూల్చివేసే పద్ధతిని బుల్డోజర్ జస్టిస్ సూచిస్తుంది.
- పౌరుల ఆస్తులను కూల్చివేయడానికి తగిన ప్రక్రియను అనుసరించేలా చూసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల 142 ప్రకారం సుప్రీంకోర్టు ఇటీవల మార్గదర్శకాలను సూచించింది.
- విధి విధానాలను పాటించకుండా నిందితుడి లేదా దోషిగా తేలిన వారి ఆస్తులను కూల్చివేయడం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు తీర్పు చెప్పింది.

**మార్గదర్శకాలు**

- ఆస్తిని కూల్చివేసే ముందు అధికారులు కనీసం 15 రోజుల నోటీసులు అందించాలి.
- అనధికారిక నిర్మాణం, నిర్దిష్ట ఉల్లంఘనలు, కూల్చివేతకు సంబంధించి కారణాలను నోటీసులో తప్పనిసరిగా పేర్కొనాలి.
- కూల్చివేతకు సంబంధించి సంబంధిత అధికారులను సంప్రదించే న్యాయపరమైన అవకాశం యజమానులు లేదా నివాసితులకు కల్పించాలి.
- ఈ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులపై కోర్టు ధిక్కార అభియోగాలు నమోదు చేసి విచారణ జరిపించాలి.
- ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలకు లేదా కోర్టు ఆదేశించిన కూల్చివేతలకు ఈ ఆదేశాలు వర్తించవని కోర్టు స్పష్టం చేసింది.

**సామూహిక శిక్షపై పరిశీలనలు**

- సామూహిక శిక్ష రూపంలో గృహాలను కూల్చివేయడం చట్టాలను ఉల్లంఘించడమేనని జస్టిస్ బి.ఆర్.గవాయ్ పేర్కొన్నారు.
- కుటుంబ సభ్యులు, భార్యాభర్తలు, పిల్లలు నేర కార్యకలాపాల్లో ఎటువంటి ప్రమేయం లేకుండా కూల్చివేతల ద్వారా జరిమానా విధించకూడదు.
- గృహాలను ధ్వంసం చేయడం అనేది రాజ్యాంగం హామీ ఇచ్చిన జీవించే హక్కును ఉల్లంఘిస్తుంది.
- న్యాయస్థానంలో నేరం రుజువయ్యేవరకు నిందితుడు నిర్దోషిగా పరిగణించబడతాడని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది.

**'రూల్ ఆఫ్ లా', అధికార విభజన**

- నేరాన్ని లేదా నిర్దోషిత్వాన్ని నిర్ధారించే అధికారం న్యాయవ్యవస్థకు ఉంది.
- దోషులుగా తేలిన వ్యక్తులపై ప్రభుత్వం ఏకపక్షంగా అధిక శిక్షను విధించరాదు.
- శిక్షార్హమైన కూల్చివేతలతో సహా ప్రభుత్వ అధికారులు అధికారాన్ని ఏకపక్షంగా వినియోగించుకోవడం న్యాయసమీక్షకు లోబడి ఉండాలి.

- మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద నేరాలకు పబ్లిక్ సర్వెంట్లను విచారించేందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ) సెక్షన్ 197(1) ప్రకారం ముందస్తు ప్రభుత్వ అనుమతి అవసరమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.
- ఐఏఎస్ అధికారులు బిభు ప్రసాద్ ఆచార్య, ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు ఏపీ మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై మనీలాండరింగ్ ఆరోపణలపై ట్రయల్ కోర్టు ఇచ్చిన విచారణను పక్కన పెట్టిన తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని సమర్థిస్తూ ఈ తీర్పు వెలువడింది.
- ఒక చట్టాన్ని దానిలోని ఏవైనా నిబంధనలను అనవసరంగా అర్థం చేసుకోకూడదనే సూత్రాన్ని నొక్కి చెబుతుంది.
- మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 71, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 197(1)ని భర్తీ చేస్తే అది పీఎంఎల్ఏ లోని సెక్షన్ 65ను నిరుపయోగంగా మారుస్తుంది.
- పీఎంఎల్ఏ ప్రొసీడింగ్స్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు సీఆర్‌పీసీ రక్షణలు చెక్కుచెదరకుండా రెండు నిబంధనలను సామరస్య పూర్వకంగా వర్తింపజేయాలని కోర్టు ఆదేశించింది.

### పోటీ పరీక్షల ప్రత్యేకం

### కరెంట్ అఫైర్స్

**సామాజిక ప్రయోజనాలపై తీర్పు**

- సామాజిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉపయోగించే సమాజ భౌతిక వనరులుగా ప్రైవేటు ఆస్తులను పరిగణించరాదని కోర్టు తీర్పునిచ్చింది.
- సోషలిజం నుంచి సరళీకరణ, మార్కెట్ ఆధారిత సంస్కరణల వైపు దేశం మారడాన్ని ఈ తీర్పు ప్రస్తావించింది.

## మనీలాండరింగ్ కేసులు

- కోర్టు నిర్ణయం దేశ ఆర్థిక పరిణామాన్ని ప్రతిబింబిస్తుంది.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 (బి) ప్రకారం సమాజానికి చెందిన భౌతిక వనరుల యాజమాన్యం, నియంత్రణను సాధారణ ప్రయోజనాల కోసం ఉత్తమంగా పంపిణీ చేయాలి.
- అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటు యాజమాన్యాన్ని కాపాడుతూ ప్రైవేటు ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ముందు సరైన విధానాలు, సమర్థనల అవసరాన్ని ఈ తీర్పు నొక్కి చెబుతుంది.

**జైళ్లలో వివక్ష, అసమానతలు**

- జైళ్లలో ఖైదీలను కులం, తరగతి లేదా హోదాల వారీగా విభజించే నిబంధనలను కోర్టులు కొట్టివేశాయి.
- ఈ రకమైన విభజన ఆర్టికల్స్ 14, 15కు వ్యతిరేకం.
- ఖైదీలందరికి గౌరవం, వివక్ష రహితం, సమాన గౌరవాన్ని కల్పించవలసిన అవసరం ఉంది.

**జైళ్లలో కుల ఆధారిత విభజనపై సుప్రీంకోర్టు వైఖరి**

- సుకన్య శాంత వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2024) కేసులో ఖైదీలను కులాలవారీగా విభజించే జైలు నిబంధనలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.
- ఈ నిబంధనలు అట్టడుగు కుల ఖైదీలను క్లీనింగ్ పనులు చేయాల్సిందిగా బలవంతపెట్టాయి. ఇది రాజ్యాంగంలోని 14, 15 అధికరణలను ఉల్లంఘించడమేనని కోర్టు పేర్కొంది.
- సమానత్వం, గౌరవాన్ని కల్పించడానికి ఇటువంటి వివక్షతా విధానాలను సవరించాలని రాష్ట్రాన్ని ఆదేశించింది.

## అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ

- అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ (ఏఎంయూ) మైనారిటీ హోదాకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టులోని 7 మంది న్యాయమూర్తుల బెంచ్ 4:3 మెజారిటీతో 1967 నాటికి ఎస్.అజీజ్ బాషా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పును రద్దు చేసింది.
- ఒక శాసనం ద్వారా ఏర్పాటు చేసిన సంస్థ మైనారిటీ సంస్థగా దావా వేయరాదు.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 30 ప్రకారం ఏఎంయూ మైనారిటీ సంస్థనా కాదా అనే అంశం ఇప్పుడు మెజారిటీ అభిప్రాయం ఆధారంగా రెగ్యులర్ బెంచ్ ద్వారా నిర్ణయిస్తారు.

**కేసు నేపథ్యం...**

- ఎస్.అజీజ్ భాషా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు 1967లో ఏఎంయూకు మైనారిటీ హోదాను సుప్రీంకోర్టు నిరాకరించి దాన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయంగా పరిగణించాలని తీర్పునిచ్చింది.
- ఫలితంగా ఏఎంయూ ఆర్టికల్ 30(1) ప్రకారం కల్పించబడే రక్షణలకు అనర్హురాలు.
- ఆర్టికల్ 30(1) ప్రకారం మతపరమైన, భాషాపరమైన మైనారిటీలకు వారి సొంత విద్యాసంస్థలను స్థాపించి, నిర్వహించుకునే హక్కు ఉంది.
- 1981 నాటి ఏఎంయూ సవరణ చట్టం విశ్వవిద్యాలయ మైనారిటీ హోదాను పునరుద్ధరించింది. అయితే సంబంధిత నిబంధనను 2006లో అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. ఇది సుప్రీంకోర్టు ప్రస్తుత సమీక్షకు దారి తీసింది.

**ఏఎంయూ చరిత్ర**

- దేశంలో ముస్లిం విశ్వవిద్యాలయాన్ని రూపొందించడానికి 1816లో సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ చేసిన ప్రయత్నాల నుంచి ఏఎంయూ ఉద్భవించింది.
- పాశ్చాత్య విద్య ద్వారా ప్రేరణ పొందిన సర్ సయ్యద్ అహ్మద్ ఏఎంయూ ఆధునిక విజ్ఞానం శాస్త్రాన్ని సాంస్కృతిక విలువలతో మిళితం చేస్తూ 'ది ఆక్స్‌బ్రిడ్జ్ ఆఫ్ ది ఈస్ట్'గా రూపొందించాలని కోరుకున్నారు.
- 1875లో మద్రాసతుల్ ఉలూమ్ ముసల్మానన్-ఎ-హింద్ స్థాపించారు. ఇది తర్వాత మహ్మదీయ ఆంగ్లో ఓరియంటల్ కళాశాలగా మారింది.
- సర్ సయ్యద్ మరణం తర్వాత మెహ్సిన్-ఉల్-ముల్క్, అగాఖాన్ వంటి నాయకులు కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రచారం చేశారు.
- బ్రిటిష్ ప్రభుత్వం ఈ విశ్వవిద్యాలయ స్థాపనను ఆమోదించింది.
- ప్రభుత్వ నియంత్రణను పెంచడం ఇతర ముస్లిం సంస్థలతో అనుసంధానాలను పరిమితం చేయడం వంటి షరతులు విధించింది.

**ఇటీవల తీర్పు**

- ఏఎంయూ మైనారిటీ స్థితిని పునఃసమీక్షించాలనే ఇటీవల సుప్రీంకోర్టు నిర్ణయం విద్యా సంస్థలను స్థాపించడానికి, నిర్వహించే హక్కును మైనారిటీలకు కల్పించే ఆర్టికల్ 35 కొనసాగుతున్న చట్టపరమైన, రాజ్యాంగ పరమైన చర్చను తెర మీదుకు తీసుకొచ్చింది.
- ఈ అంశం ఇప్పుడు సాధారణ బెంచ్ ముందు ఉన్నందున తుది నిర్ణయం మైనారిటీ విద్యా హక్కుల భవిష్యత్తును రూపొందిస్తుంది.
- భారతదేశమంతటా ఇలాంటి సంస్థలకు ఉదాహరణగా నిలుస్తుంది.

## సాయుధ దళాల చట్టం

- కల్లోలిత ప్రాంతాల్లో శాంతి పునఃస్థాపనకు సాయుధ దళాలకు విస్తృత అధికారాలను ఈ చట్టం కల్పిస్తుంది.
- ఇటీవల కేంద్ర హోం శాఖ నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం 1958ను మరో ఆరు నెలలు పొడిగించింది. నాగాలాండ్‌లోని 8 జిల్లాలు 21 పోలీస్ స్టేషన్ల పరిధిలో అదేవిధంగా అరుణాచల్‌ప్రదేశ్‌లోని నిర్దిష్ట ప్రాంతాల్లో ఈ చట్టం అమలవుతుంది.

**చట్టం నేపథ్యం**

- క్విట్ ఇండియా ఉద్యమాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ వలస ప్రభుత్వం 1942, ఆగస్టు 15న సాయుధ దళాల ప్రత్యేక అధికారాల ఆర్డినెన్సును ప్రకటించింది.
- దేశ విభజన ఫలితంగా తలెత్తిన అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడానికి 1947లో అసోంలోని కల్లోలిత ప్రాంతాల కోసం చేసిన చట్టంతో పాటు నాలుగు చట్టాలకు ఈ ఆర్డినెన్స్ పునాది.
- సాయుధ దళాల (అసోం, మణిపూర్) ప్రత్యేక అధికారాల చట్టం 1958 నాగాలాండ్‌లోని కొండ ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో తిరుగుబాటును ఎదుర్కోవడానికి 1955 నాటి అసోం డిస్టర్బ్‌డ్ ఏరియా యాక్ట్ ఆధారంగా రూపొందించారు.

**ముఖ్య లక్షణాలు**

- కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వంతో కల్లోలిత ప్రాంతంగా ప్రకటించిన ప్రాంతాల్లోనే ఈ చట్టం అమలు చేయబడుతుంది. ఈ చట్టం ప్రకారం భద్రతా దళాలు బలప్రయోగం చేయవచ్చు.
- ఎటువంటి వారెంట్ లేకుండానే వ్యక్తులను అరెస్ట్ చేయవచ్చు. పబ్లిక్ ఆర్డర్‌ను కాపాడటం కోసం అవసరమైతే కాల్చి చంపవచ్చు.
- ఈ చట్టం సాయుధ దళాల సిబ్బందికి ప్రాసిక్యూషన్ నుంచి చట్టపరమైన మినహాయింపును కల్పిస్తుంది.
- వాస్తవానికి నాగాలాండ్, మణిపూర్, అసోం ఇతర రాష్ట్రాల్లో తిరుగుబాట్లను ఎదుర్కోవడానికి ఈ చట్టం రూపొందించారు.
- కాలక్రమేణా త్రిపుర, మేఘాలయ వంటి రాష్ట్రాలు ఈ చట్టాన్ని రద్దు చేశాయి.
- 1990లో తీవ్రవాదం పెరగడంతో ఈ చట్టాన్ని జమ్మూకశ్మీర్‌కు కూడా విస్తరించారు.

**న్యాయ, శాసన పర్యవేక్షణ**

- నాగా పీపుల్స్ మూవ్‌మెంట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు 1998 తీర్పులో ఈ చట్టం రాజ్యాంగ బద్ధతను సుప్రీంకోర్టు సమర్థించింది.
- ఏదైనా ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా సుమోటోగా ప్రకటించే అధికారం కేంద్రానికి ఉంది. కాని ప్రకటన చేసే ముందు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని కోర్టు సూచించింది.
- ఈ చట్టాన్ని రద్దు చేయాలని దానిలోని నిబంధనలను ఇతర చట్టాల్లో చేర్చాలని జీవన్‌రెడ్డి కమిటీ (2005) సూచించింది. అయితే ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

## సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ

- కోచింగ్ సెంటర్ల ద్వారా మోసపూరిత మార్కెటింగ్‌ను నిరోధించడానికి, విద్యార్థులను రక్షించడానికి కోచింగ్ సెక్టార్‌లో తప్పుదారి పట్టించే ప్రకటనల నివారణకు మార్గదర్శకాలు 2024ను ప్రవేశపెట్టింది.

**కీలక నిర్వచనాలు**

- కోచింగ్ అనేది అకడమిక్ సపోర్ట్, ఎడ్యుకేషన్, స్టడీ ప్రోగ్రామ్‌లను కలిగి ఉంటుంది. కానీ కౌన్సెలింగ్, క్రీడలు, కళలు, సృజనాత్మక కార్యకలాపాలు కోచింగ్ పరిధిలోకి రావు.

**మార్గదర్శకాలు, ముఖ్యాంశాలు**

- కోర్సులు, ఫ్యాకల్టీ అర్హతలు, ఫీజు వాపసు విధానాల గురించి తప్పుదారి పట్టించే సమాచారాన్ని ఇది నిషేధిస్తుంది. కోచింగ్ సెంటర్లు వాటి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, వనరులను కచ్చితంగా సూచించారు.
- విద్యార్థుల రాతపూర్వక అనుమతి లేకుండా ప్రకటనల్లో విద్యార్థుల పేర్లు లేదా ఫొటోలు ఉపయోగించొద్దు.
- కోచింగ్ సెంటర్లు తప్పనిసరిగా నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్‌తో భాగస్వాములు కావాలి.

**- అమిగోస్ సౌజన్యంతో ...**

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎయిర్‌పోర్ట్ అథారిటీలో...

**ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నార్త్ రీజియన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 224
- **పోస్టులు:** సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్
- **విభాగాలు:** అఫీషియల్ లాంగ్వేజ్, అకౌంట్స్, ఎలక్ట్రానిక్స్, ఫైర్ సర్వీస్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 5
- **వెబ్‌సైట్:** www.aai.aero/careers

### సీఎస్ఐఆర్‌లో...

**సీఎస్ఐఆర్- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టాక్సికాలజీ రీసెర్చ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- **విభాగాలు:** జనరల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, స్టోర్ అండ్ పర్చేజ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 19
- **వెబ్‌సైట్:** http://iitr.res.in

### సీఎఫ్‌టీఆర్‌ఐలో...

**సీఎస్ఐఆర్-సెంట్రల్ ఫుడ్ టెక్నాలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎఫ్‌టీఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 35
- **పోస్టులు:** సైంటిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 14
- **వెబ్‌సైట్:** https://cftri.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్-1 : పోటీ పరీక్షల ఉపయుక్తం, జూనియర్ ఇంటర్ మోడల్ పేపర్, కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# గాంధీజీ సౌతాఫ్రికాలో ప్రారంభించిన పత్రిక ఏది?

### గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం

### జాగ్రఫీ

**ఫిబ్రవరి 07 తరువాయి**

**81. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| 1) రాజస్థాన్ | ఎ. కోటా |
| 2) గుజరాత్ | బి. బరోడా |
| 3) మధ్యప్రదేశ్ | సి. హజీరా |
| 4) తెలంగాణ | డి. మణుగూరు |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**82. అల్ట్రా మెగాపవర్ ప్లాంట్ అంటే?**
1) 1000 MW ప్రాజెక్ట్
2) 4000 MW కంటే ఎక్కువ ఉన్న ప్రాజెక్ట్
3) 1000 MW కంటే తక్కువ ఉన్న ప్రాజెక్ట్ 4) ఏదీకాదు

**83. ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ ఎక్కడ ఉంది?**
1) తమిళనాడు 2) మహారాష్ట్ర
3) గుజరాత్ 4) ఉత్తరప్రదేశ్

**84. జతపరచండి.**

| | |
|---|---|
| 1. ఆరెంజ్ | ఎ. నిమ్మజాతి తోటలు |
| 2. రౌండ్ | బి. బంగాళదుంప |
| 3. ఉదా | సి. ఉన్ని వస్తువులు |
| 4. ఎరుపు | డి. టమాటా, మాంసం |

1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
4) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

**85. మిశ్రమ వ్యవసాయం అంటే?**
1) ఒకేసారి అనేక రకాల పంటలను వేసి పండించడం
2) పంటల మార్పిడి
3) పంటలు పండించడం, పాలిచ్చే పశువులను పెంచడం
4) పప్పు ధాన్యలను వరిధాన్యాలను పండించడం

**86. హెబీజే పైప్‌లైన్ ఏ రాష్ట్రాల నుంచి వెళ్తుంది?**
1) మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్
2) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్
3) మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్
4) ఉత్తరప్రదేశ్, అసోం, గుజరాత్

**87. సాగర్ మాలా అనే పేరు దేనికి సంబంధించింది?**

1) ఒక డ్రిల్లింగ్ వాహనం
2) ఓడరేవు అభివృద్ధి ప్రాజెక్ట్
3) హిందూ మహాసముద్రంలోని చమురు బావి 4) పైవేవీకావు

**88. ప్రపంచంలో మతాలవారీగా అధిక జనాభా ఉన్న దేశాలతో సరిగా జతపరచండి.**

| | |
|---|---|
| 1. క్రైస్తవులు | ఎ. అమెరికా |
| 2. ముస్లింలు | బి. ఇండోనేషియా |
| 3. హిందువులు | సి. భారత్ |
| 4. బౌద్ధులు | డి. చైనా |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**89. తెలంగాణలోని పీఠభూములను సరిగా జతపరచండి.**

| | |
|---|---|
| 1. బైసీమ్ | ఎ. నిర్మల్ పీఠభూమి |
| 2. భువనగిరి | బి. రాజన్నపేట |
| 3. దేవరకొండ | సి. భైంసా |
| 4. మిర్యాల గూడ | డి. నల్లగొండ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**90. కింది వాటిలో సరైనవి?**
1) భారీ నీటి పారుదల ప్రాజెక్ట్ అంటే 10 వేల హెక్టార్లలో విస్తరించి ఉండేది
2) మధ్యతరహా ప్రాజెక్ట్ అంటే 2-10 వేల హెక్టార్స్ మధ్యలో ఉండేది
3) చిన్న తరహా ప్రాజెక్ట్ 2 వేల హెక్టార్స్ కంటే తక్కువ విస్తరించి ఉంటుంది
4) పైవన్నీ

**91. రిజర్వాయర్స్‌ను వాటి జిల్లాలతో అమర్చండి.**

| | |
|---|---|
| 1) మేడిగడ్డ బ్యారేజీ | ఎ. జయశంకర్ భూపాలపల్లి |
| 2) ఎల్లంపల్లి రిజర్వాయర్ | బి. పెద్దపల్లి |
| 3) మలక్‌పేట రిజర్వాయర్ | సి. రాజన్న సిరిసిల్ల |
| 4) ధర్మారావు పేట చెరువు | డి. కామారెడ్డి |

1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి 4) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

**92. తెలంగాణలోని అడవుల రకాలు ఎన్ని?**
1) 3 2) 4 3) 2 4) 5

**93. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పూర్తిగా విద్యుదీకరించిన సంవత్సరం?**
1) 1991 2) 1992
3) 1993 4) 1994

**94. పోర్చుగీసు గవర్నర్ జనరల్ ఆల్బుకర్క్ శ్రీకృష్ణదేవరాయలతో శాంతి ఒప్పందానికి ఎవరిని పంపాడు?**
1) గెరాల్డ్ అంజీర్ 2) కాబ్రియల్
3) ఫ్రేయర్ లూయిస్ 4) జేమ్స్-1

**95. వివేకానంద పుస్తకాలు ఏవి?**
1) ప్రాచ్య పాశ్చాత్య, రాజయోగ
2) కర్మయోగ, భక్తియోగ
3) జ్ఞానయోగ, నా గురువు, వర్తమాన భారత్ 4) పైవన్నీ

**96. దివ్యజ్ఞాన సమాజం గురించి సరికాని వాక్యం?**
1) దీన్ని 1875లో న్యూయార్క్‌లో స్థాపించారు
2) దీన్ని హెచ్‌పీ బ్లావట్స్కీ, ఎంఎస్ ఆల్కాట్‌లు స్థాపించారు
3) దీని లక్ష్యం వేదాలను బోధించడం
4) ప్రకృతిలో మానవులంతా సమానమే అని చెప్పింది

**97. డీకే కార్వే గురించి సరైన వాక్యం?**
1) 1896లో హిందూ విడో హోంను స్థాపించాడు
2) ఇతన్ని భారతరత్న అవార్డు వరించింది
3) 1916లో మొదటి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు
4) పైవన్నీ

**98. హెచ్‌పీ బ్లావట్స్కీ ఏ సిద్ధాంతం అనీబిసెంట్‌ను ప్రభావితం చేసింది?**
1) శాంతి సిద్ధాంతం
2) రహస్య సిద్ధాంతం
3) ఉదార సిద్ధాంతం
4) ఉపయోగిత సిద్ధాంతం

**99. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| 1) రామకృష్ణ | ఎ. ఈశ్వరీపురి |
| 2) వివేకానంద | బి. రామకృష్ణ పరమహంస |
| 3) సిస్టర్ నివేదిత | సి. వివేకానంద |
| 4) దయానంద సరస్వతి | డి. వీరజానంద |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**100. కింది వాటిలో అసత్య వాక్యాన్ని గుర్తించండి.**
1) బాలకృష్ణ జంబేకర్ 'దర్పణ్' అనే పత్రికను నడిపారు
2) జ్యోతిరాం బాపూలేను మహాత్మ అనే బిరుదుతో పిలుస్తారు
3) పురోహితులు పవిత్రులు అన్నది గోపాల హరిదేశ్ ముఖ్
4) కర్బన్ దాస్ ముఖర్జీ గుజరాత్‌కు చెందిన సంఘ సంస్కర్త

**101. రైతు ఉద్యమాలను జరిగిన సం.లతో జతపరచండి.**

| | |
|---|---|
| 1. చంపారన్ ఉద్యమం | ఎ. 1917 |
| 2. ఖేడా ఉద్యమం | బి. 1918 |
| 3. మోప్లా తిరుగుబాటు | సి. 1921 |
| 4. పుణె సార్వజనక సభ | డి. 1876 |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**102. 1856 సిపాయిల తిరుగుబాటు గురించి అసత్య వాక్యం?**
1) ఢిల్లీలో ఈ తిరుగుబాటును హట్సన్ అణిచివేసారు
2) సమాచార లోపం వల్ల భారతీయులు ఓడిపోయారు
3) భారతీయులు అధునాతన ఆయుధాలను ఉపయోగించారు
4) దీన్ని 'అందరి తిరుగుబాటు' అన్నది చార్లెస్ బాల్

**103. గాంధీజీ సౌతాఫ్రికాలో ప్రారంభించిన పత్రిక ఏది?**
1) యంగ్ ఇండియా
2) న్యూ ఇండియా
3) హరిజన్
4) ఇండియన్ ఒపీనియన్

**104. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. 1919 చట్టం ముస్లిమ్లకు ప్రత్యేక నియోజకవర్గాలను కేటాయించింది
బి. 1929 లాహోర్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక నియోజకవర్గాలను ఆమోదించింది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏవీకావు

**105. మద్రాస్‌లో స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించిన కాంగ్రెస్ నాయకుడెవరు?**
1) సీ రాజగోపాలచారి
2) టంగుటూరి ప్రకాశం పంతులు
3) వీవో చిదంబర పిళ్లై
4) ముట్నూరి కృష్ణారావు

**106. నాకు రక్తాన్ని ఇవ్వండి, మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పింది ఎవరు?**
1) నేతాజీ సుభాష్ చంద్రబోస్
2) లోకమాన్య బాల గంగాధర్ తిలక్
3) మహాత్మాగాంధీ 4) భగత్ సింగ్

**107. మొదటిసారి 'ద్విజాతి సిద్ధాంతాన్ని' ప్రతిపాదించిన నాయకుడు?**
1) మహ్మద్ ఇక్బాల్
2) మహ్మద్ అలీజిన్నా
3) మౌలానా మహ్మద్ జౌహర్
4) సయ్యద్ అహ్మద్ ఖాన్

**108. భారత్ వదలి వెళ్లాలనే నిర్ణయాన్ని బ్రిటిష్ పార్లమెంట్‌లో 1947, ఫిబ్రవరి 20న ఎవరు ప్రకటించారు?**
1) లార్డ్ మౌంట్ బాటన్
2) క్లెమింట్ అట్లీ
3) విన్‌స్టన్ చర్చిల్
4) లార్డ్ బర్కే

**109. అత్యల్ప మైనారిటీలకు ప్రాతినిధ్యం వహించే సంస్థగా భారత జాతీయ కాంగ్రెస్‌ను అవహేళన చేసింది ఎవరు?**
1) లిట్టన్ 2) రిప్పన్
3) డఫ్రిన్ 4) కర్జన్

**110. బ్రిటిష్ ప్రభుత్వం హంటర్ కమిటీని ఏ సంఘటనను విచారించడానికి నియమించింది?**
1) ఖిలాఫత్ ఉద్యమం
2) బార్డోలి సత్యాగ్రహం
3) జలియన్ వాలాబాగ్ విషాదం
4) చౌరీచౌరా సంఘటన

**111. శాతవాహనుల రాజులకు సంబంధించి సరైనది?**
1) శాతవాహన రాజ్య స్థాపకుడు శ్రీముఖుడు
2) ఎక్కువ కాలం పాలించిన వాడు 2వ శాతకర్ణి
3) సంస్కృతాన్ని రాజభాషగా చేసింది కుంతల శాతకర్ణి
4) పైవన్నీ

**112. శాతవాహనుల నాణాలకు సంబంధించి సరికానిది?**
1) వీరు సీసపు నాణాలను ఎక్కువగా ఉపయోగించారు
2) ఉజ్జయినీ గుర్తులో నాణాలను ముద్రించిన రాజులు. మొదటి శాతకర్ణి, గౌతమీపుత్ర శాతకర్ణి
3) వీరి కాలంలో మిశ్రమ నాణ్యం పొట్రాన్
4) గౌతమీపుత్ర శాతకర్ణి నాణాలపై ఓడ బొమ్మలను ముద్రించారు

**113. శ్రీశాంతమూలుడు వేయించిన శాసనాలు ఏవి?**
1) రెంటల శాసనం
2) దాచేపల్లి శాసనం
3) కేశ్లాపూర్ శాసనం 4) పైవన్నీ

**114. వీరపురుష దత్తుని గురించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1) మేనత్తల కూతురులను వివాహం చేసుకొన్నాడు
2) ఇతన్ని దక్షిణ భారతదేశ అశోకుడు అని అంటారు
3) సంస్కృతంలో అనేక శాసనాలను వేయించాడు
4) ఇతని కాలంలో ఉపాశిక బోధశ్రీ బౌద్ధ మతానికి ఎనలేని సేవ చేసింది

**115. వేములవాడ చాళుక్యుల రాజ్య భాగాలు ఎక్కడెక్కడ విస్తరించాయి?**
1) పొదనాడు (నిజామాబాద్)
2) సబ్బినాడు (కరీంనగర్)
3) చెన్నూరు (ఆదిలాబాద్), రామడుగు (నల్లగొండ, మహబూబ్ నగర్)
4) పైవన్నీ

**116. రెండో అరికేసి గొప్పదనం కానిది?**
1) వేములవాడ చాళుక్యుల్లో అగ్రగణ్యుడు
2) ఇతని ఆస్థాన కవి పంపకవి
3) 100 నివర్తనాల భూమిని ఆదిత్య దేవాలయానికి దానం చేశాడు
4) కొన్ని వేల ఆవులను, నాగళ్లను దానం చేశాడు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 81.1 | 82.2 | 83.1 | 84.2 |
| 85.3 | 86.3 | 87.2 | 88.1 |
| 89.1 | 90.4 | 91.2 | 92.1 |
| 93.3 | 94.3 | 95.4 | 96.3 |
| 97.4 | 98.2 | 99.1 | 100.3 |
| 101.8 | 102.3 | 103.4 | 104.4 |
| 105.3 | 106.1 | 107.1 | 108.2 |
| 109.3 | 110.3 | 111.4 | 112.4 |
| 113.4 | 114.3 | 115.4 | 116.4 |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్